క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- మినీ స్టేడియంలో ఆటల పోటీలు ప్రారంభం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో వివిధ శాఖల అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతోపాటు విశిష్ట అతిథులుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ హాజరై క్రికెట్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్, డీసీపీ ఉల్లాసంగా బౌలింగ్, బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యజీవితంలో ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు అనేక సవాళ్లతో ఒత్తిడికి లోనవుతూ విధులు నిర్వర్తిస్తుంటారన్నారు. ఒత్తిడిని జయించడానికి ఇలాంటి ఆటల పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా ఆటల్లోని గెలుపోటములు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. క్రికెట్ మ్యాచ్‌లో రెవెన్యూశాఖ విజేత కాగా, పోలీస్ శాఖ రన్నరప్‌గా నిలిచింది. క్యారమ్స్‌లో విన్నర్ పీ అరుణ, రన్నర్‌గా పీ శృతి, మ్యూజికల్ చైర్‌లో విన్నర్ ఎం రజిత, రన్నర్‌గా అరుణ, లెమన్ అండ్ స్పూన్ విన్నర్ సీహెచ్ ఆరోగ్య మేరీ, రన్నర్‌గా పీ శృతి, బ్యాడ్మింటన్‌లో విన్నర్ డీ విక్రమ్, రన్నర్‌గా రామారావు నాయక్ నిలిచారు. కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, క్రీడలు, యువజన శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్టేడియంలో బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను ట్రాన్స్‌జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య చికిత్సను పొందడానికి ప్రతి గురువారం మైత్రి క్లినిక్‌లో సంబంధిత డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే, జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్, సీడీపీవో రమాదేవి పాల్గొన్నారు.

పొలం బాటలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

నర్మెట, డిసెంబర్ 5 : ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా రైతులు ప్రతి మోటరుకు 3 ఎంవీఏఆర్ కెపాసిటర్లు పెట్టుకోవాలని విద్యుత్ ఏఈ సుధాకర్ సూచించారు. మండలంలోని హన్మంతాపూర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఈ బాలు, ఎల్ఐ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్, డిసెంబర్ 5 : ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో శనివారం తలపెట్టిన రాష్ట్ర ఆటోల బంద్‌ను మండలంలో విజయవంతం చేయాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు పులి ధనుంజయ్ కోరారు. మండలంలోని ఉప్పుగల్లులో గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో, ఇతర వాహనాలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించాలని, ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తలపెట్టిన ఆటోల బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గాదే సుధాకర్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 5 : మాదిగల ఐక్య సంక్షేమ సంఘం(మాస్) రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని తానే ధార్‌పల్లి గ్రామానికి చెందిన గాదే సుధాకర్‌ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, తనపై నమ్మకంతో తనకు పదవి వచ్చేలా కృషి చేసిన నాయకులు, వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌కు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I,**MOHD SHAIK SHAKEEL** (Old Name) H.No.: 1-7-377, REVENUE COLONY, HANAMKONDA, TG, have changed my name as **SHAIK SHAKEEL** (NEW NAME) and hence forth I will be called as **SHAIK SHAKEEL** for all the future purposes.

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474, 8374999475

NTW-326564

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కలెక్టరేట్‌లో ఏవో మన్సూరికి వినతిపత్రం అందజేస్తున్న యశ్వంతాపూర్ గ్రామ దళిత రైతులు

టీఎన్జీవోస్ భవనానికి దళితుల భూమే దొరికిందా?

నేడు జరిగే శంకుస్థాపన ఆపాలని వేడుకోలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి దళితుల భూమే దొరికిందా? అని జనగామ మండలంలోని యశ్వంతాపూర్ గ్రామ దళిత రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం జనగామ కలెక్టరేట్ ఏవో మన్సూరికి ఇదే విషయంపై దళిత రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ జనగామ మండలంలోని యశ్వంతాపూర్ గ్రామంలో దళితులు వ్యవసాయం చేసుకోవడానికి 54 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. సంబంధిత రైతులు ఆ భూములకు వెళ్లడానికి ఉన్న ఏకైక నక్క బాటలో ప్రస్తుతం టీఎన్జీవోస్ భవనం నిర్మించడానికి రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దయచేసి ఆ స్థలంలో శుక్రవారం జరిగే శంకుస్థాపన కార్యక్రమం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవోస్ భవనం నిర్మించడం వల్ల సుమారు 40 ఎకరాల్లో వ్యవసాయం చేసుకునే దళిత రైతులు తమ భూములకు వెళ్లడానికి దారి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల నుంచి ఇదే మార్గంలో రైతులు భూములకు వెళుతున్నారని, రైతులకు ఇబ్బంది కలుగకుండా యశ్వంతాపూర్ పెట్రోల్ పంపు వెనకాల ఉన్న 10 గుంటల స్థలంలో టీఎన్జీవోస్ భవనాన్ని నిర్మించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో దళిత రైతులు బొట్ల మహేశ్, జీ నర్సయ్య, ఉప్పలయ్య, యాదగిరి, కృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ నేత కోడూరి శివకుమార్‌గౌడ్

పేదింటి పెళ్లికి 'కోడూరి' ఆర్థికసాయం

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కుందారపు రవి-లావణ్య దంపతుల కుమార్తె మానస వివాహం గురువారం గ్రామంలో జరిగింది. వివాహానికి బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తనవంతుగా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల నర్సమ్మ సిద్ధిరాములు, నాయకులు చెవిటి శ్రీకాంత్, బింగి భరత్, రామయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జీసీడీవో గౌసియా

కేజీబీవీని సందర్శించిన అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 5 : నమిలిగొండలోని కేజీబీవీని డీఈవో రమేశ్, జీసీడీవో గౌసియా గురువారం సందర్శించారు. పాఠశాల వంటగదిని, సరుకులను పరిశీలించారు. వంటలు తయారు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల హాజరు పట్టిక, మెనూ రిజిస్టర్లను పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన బ్రేక్ ఫాస్ట్‌ను రుచి చూశారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత, ఏఎన్ఎం యాకలక్ష్మి, మమత, కృష్ణవేణి, శ్రీదేవి, సుధ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అటవీశాఖ సిబ్బంది

ఎలుగుబంటి ఉంది జాగ్రత్త..!

జఫర్‌గఢ్, డిసెంబర్ 5 : జఫర్‌గఢ్‌తో పాటు సమీప గ్రామాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. జఫర్‌గఢ్ సమీప గుట్టల నుంచి ఎలుగుబంట్లు ప్రవేశించే ప్రమాదం ఉన్నందున రాత్రి వేళలో ప్రజలు బయటకు రాకూడని అటవీశాఖ సిబ్బంది తెలిపారు. ప్రజలు రాత్రివేళల్లో అక్కడక్కడ నిప్పు, చలి మంటలు వెలిగించాలని సూచించారు. తినే పదార్థాలు, కూరగాయలను బయట పెట్టవద్దని, ఒక వేళ ఎలుగుబంట్లు కనిపిస్తే 9866533612 నెంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వాచర్‌లు మోహన్, సంతోష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రమణారెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. ప్రజల తరపున ప్రతిపక్ష హోదాలో ప్రశ్నించే హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిని అకారణంగా అరెస్టు చేయించడం అప్రజాస్వామికమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆందోళనలు, అరెస్టులు, కేసులకు బీఆర్ఎస్ నేతలు భయపడలేదన్నారు. అక్రమ అరెస్టులతో ఏమి చేయలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని, బీఆర్ఎస్ నేతలపై కాదని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పి, వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నాయకులు గందమల్ల నరేందర్, షబ్బీర్, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, గర్నెపల్లి మల్లయ్య, మీస శ్రీనివాస్, యాదగిరి, మల్లేశం, అనిల్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇర్రి రమణారెడ్డి

'నిధుల గోల్‌మాల్' దోషులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య పేరిట జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నాలుగు ఎకరాల భూమిని రూ.2.35 కోట్లతో అధిక ధరకు కొనుగోలు చేసి 'నిధుల గోల్‌మాల్'కు పాల్పడిన అవినీతి అధికారులతో పాటు సమాఖ్యలో బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖలోని పలువురు సెర్ప్ అధికారులు, మహిళా సమాఖ్య బాధ్యులు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద సర్వే నంబర్ 233/సీ1/1/12/2, 233/సీ1/2/2లో అధిక ధరకు కొనుగోలు చేసిన భూములు ప్రభుత్వానికి చెందినవన్నారు. సదరు గ్రామానికి చెందిన మాజీ వీఆర్వోతో పాటు మాజీ సర్పంచ్ కలిసి ఈ ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ సంస్థకే విక్రయించి మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇందులో అవినీతికి పాల్పడిన అధికారులు, మహిళా సమాఖ్య బాధ్యులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు సంబంధం ఉన్న ప్రతి ఒకరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. బాధ్యుల నుంచి రూ.2.35 కోట్లు రికవరీ చేయాలన్నారు. అలాగే ఈ భూమి క్రయ, విక్రయాలకు ఎలాంటి సంబంధం లేకుండా మహిళా సమాఖ్య నుంచి రూ.2.35 కోట్లు చెక్కుల రూపంలో పొందిన 21 మందిపై కూడా కేసులు పెట్టాలన్నారు. సర్వే నంబర్ 233, 234లోని భూమిపై సమగ్ర విచారణ జరిపించి హద్దులు నిర్ణయించాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా ఇప్పటికే బాధ్యులైన వారి నుంచి రూ.30 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు. మిగతా డబ్బులు కూడా రికవరీ చేసి అవినీతికి పాల్పడిన అందరిపై క్రిమినల్ కేసు పెడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బూడిద గోపి, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, ఉపేందర్, నరేందర్, అజారుద్దీన్, రమేశ్, వెంకట మల్లయ్య, లింగం, కల్యాణి, లలిత, శ్రీకాంత్, అంజమ్మ, రజిత, మల్లేశ్, ఆనందం, మల్లేశ్ రాజ్, సౌందర్య, కనకాచారి, సురేశ్, మహేందర్, నిర్మల, మమత, శిరీష, శ్రీలత, హరిచరణ్, కవిత, స్వప్న, నర్సింహస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

చిల్పూర్, డిసెంబర్ 5 : జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, చిల్పూరు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కృష్ణాజిగూడెంలో గురువారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పశువైద్యఅధికారి డాక్టర్ ముడికే అనేశ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. లింగ నిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే ఆడ దూడలు మాత్రమే పుడతాయని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో 42 పశువులకు టీకాలు వేయడంతో పాటు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే, నాలుగు గేదెలకు కృత్రిమ గర్భధారణ, 11 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణాజిగూడెం విజయ డెయిరీ అధ్యక్షుడు సాధం రమేశ్, ఎల్ఎస్ఏ రమేశ్, వీఏ ఫయాజ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రలు ఆయస్, రమణాచారి, జగ్గుమల్, భిక్షపతి, రాజేశ్, పశువైద్య సిబ్బంది నాగరాజు, పాడి రైతులు దాసరి ఆగులు, మ్యాదర బోయన ఆగయ్య, సాదం లింగయ్య, కుంచాల బొందయ్య, వడ్ల కొండ లక్ష్మయ్య, ఊరడి బుచ్చిరాజ్ పాల్గొన్నారు.

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి అనేశ్, వైద్య సిబ్బంది

రైతులు సుస్థిర సేంద్రియ వ్యవసాయం చేయాలి

- ప్రపంచ మృత్తిక దినోత్సవంలో మండల వ్యవసాయాధికారుల సూచన
- పలు చోట్ల రైతులకు అవగాహన సదస్సులు

లింగాలఘనపురం/దేవరుప్పుల/చిల్పూరు, డిసెంబర్ 5 : రైతులు సుస్థిర సేంద్రియ వ్యవసాయం చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని లింగాలఘనపురం ఏవో వెంకటేశ్వర్లు సూచించారు. ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని(నేలదినోత్సవం) పురస్కరించుకుని మండలంలోని సిరిపురం, బండ్లగూడెం, వనపర్తి, కుందారం రైతు వేదికల్లో గురువారం జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంలో రైతులు రసాయన మందుల వినియోగం తగ్గించాలన్నారు. పశువుల పేడ, కోళ్ల రెట్టలాంటి వాటిని ఎరువులుగా వినియోగించుకోవాలని సూచించారు. తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకుని తదనుగుణంగా పంటలను వేసి లాభాలను పొందాలన్నారు. సదస్సుల్లో ఏఈవోలు అపూర్వ, స్పందన, వెన్నెల, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, దేవరుప్పుల మండలకేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బీ దివ్య రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణలో 22 రకాల సంపన్నమైన నేలలు ఉన్నాయని, వీటిని నిర్వీర్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో సాగర్, రైతులు ఈదునూరి సోమిరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, మొలుగూరి వీరస్వామి, చీకటి యాదయ్య, లింగాల గౌరయ్య, బోడపట్ల నవీన్, అబ్బాస్, అహ్మద్, రమణారెడ్డి, గోలి నర్సింహారెడ్డి, మహ్మద్ నూర్జానా పాల్గొన్నారు. చిల్పూరు మండలంలోని మల్కాపూర్ రైతు వేదికలో ఏవో నజీరుద్దీన్ మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో బుర్ల నర్సింహులు, రైతులు కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, వెన్నం రవీందర్‌రెడ్డి, మాదిరెడ్డి మోహన్‌రెడ్డి, పుల్ల అశోక్, కట్ట రవి, సంపత్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వడ్డేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండల కేంద్రంలోని రైతు వేదికలో మాట్లాడుతున్న ఏవో దివ్య

చిల్పూరు : మల్కాపూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి నజీరుద్దీన్

బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మాజీ సర్పంచ్‌కు ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, డిసెంబర్ 5 : కామారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ బిళ్ల అంజమ్మ తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆమె దశదిన కర్మలో బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. అంజమ్మ- యాదవరెడ్డి దంపతులతో పాటు, వెంకటమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, ఏల సుందర్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు ఆల కుంట్ల యాదగిరి, ఎర్రంరెడ్డి సంజీవరెడ్డి, ఉప్పుల సాంబ్రూట్, జోగు ప్రదీప్ తదితరులు ఉన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకుర్తి, డిసెంబర్ 5 : అఖిల భారత యాదవ మహాసభ యూత్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వావిలాల గ్రామానికి చెందిన శీల లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా గూడూరు గ్రామానికి చెందిన బెల్లి సంపత్, ఉపాధ్యక్షులుగా బైకాని శ్రీనివాస్(తీగారం), బెల్లి వెంకటేశ్(గూడూరు) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శీల లింగయ్య మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజు యాదవ్, మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్, సలేంద్ర సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సదానందం గౌడ్

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపల్లి, డిసెంబర్ 5: చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, ప్రవేశాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రత్యేక ప్రవేశాలకు ఈ నెల 11 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ప్రవేశ ఫీజును మీ సేవ కేంద్రంలో చెల్లించాలని సూచించారు. వివరాలకు 93460 20003 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం కీర్తి రమేశ్ పాల్గొన్నారు.

మంతెన రాజును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిల్పూరు, డిసెంబర్ 5 : మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త మంతెన రాజు అనారోగ్యంతో హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చిక్సిత పొందుతుండగా బాధితుడిని గురువారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించారు. ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట చిల్పూరు మండల ఇన్‌చార్జి మలోత్ రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్‌పీ బానోత్ కమల

కూలీల సంక్షేమం కోసమే ఉపాధి హామీ

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : కూలీల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఉపాధి హామీని ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నదని డీఆర్‌పీ బానోత్ కమల అన్నారు. గురువారం ఆలింపూర్ పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్ అధ్యక్షతన ఉపాధిహామీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఏడాదికి సంబంధించి గ్రామానికి మంజూరైన నిధులు రూ.22.40 లక్షలకు సంబంధించి 42 పనుల వివరాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్, సామాజిక తనిఖీ గ్రామ రిసోర్స్ పర్సన్లు గౌతమి, మౌనిక, టీఏ కరుణాకర్, కారోబార్ మురళి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఉపేందర్

రఘునాథపల్లి, డిసెంబర్ 5 : లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ చందు